## ఇది స్త్రీ పురుషులిద్దరికి వర్తించినప్పుడు ఎవరు ఎవరికి లోబడాలి?

**Key Term**

***ὑποτάσσω***

***hypotasso* = Submit**

### సంఘములోనైనా గృహములోనైనా
### స్త్రీ పురుసులిద్దరూ ఒకరికొకరు లోబడాలి!

ప్రభువుయొక్క హృదయాన్ని ఆయన ధీనత్వపు వైఖరిని పరిచర్యను ప్రలిఫలింప చేయుటకు క్రైస్తవులకు ఒక మంచి అవకాశమున్నది. మనము ఇతరులపై అధికారామును చూపగోరితే, లోకాన్ని పోలి వుంటాము. లోకానికి పరస్పర విధేయత అర్ధము కాదు. ఎఫెసీ 5:21లో పౌలు విశ్వాసులకు కొన్ని ఆదేశాలిచ్చాడు.

### "క్రీస్తునందు భయముతో ఒకనినొకడు లోబడియుండుడి"

**మూలవాక్యము - ఎఫెసీ. 5:21**

పౌలు ప్రసంగమందు ఇదొక మూలవాక్యముగా పరిగణించబడుచూ గొప్ప విశిష్టతను సంపాదించుకున్నది. ఈ వచనము "ఆత్మ పూర్ణులైయుండుడి"అనే ఆదేశముతో అవనాభావ సంబంధాలును కలిగివంటూ అదే సమయములో కుటుంబానికి ఒక సాంకేతిక చిహ్నంగా ఎంచబడుచున్నది. "ఒకనినొకడు ఆచరణాత్మకముగా లోబడుటను" గూర్చి క్రీస్తుప్రభువు మరియు సంఘము విషయమై ఈ క్రింది వచనాలు తెలియచేయుచున్నాయి. మనము యేసు అడుగుజాడలలో నడిచేవారము గనుక ఆయన యందు ఒకరికొకరము లోబడవలసినవారమై యున్నాము.

### స్త్రీ పురుషులలో లోబడుట అనునది కేవలం ఒక్క వైపేనా? లేదు!

**పౌలు ఆజ్ఞాపించినది ఎవరికి?**

ఎఫెసీ 5:21-33లో ఆజ్ఞార్ధక ప్రయోగమైన ఆదేశాలు స్త్రీలకు ఇవ్వబడలేదు గాని పురుషులకు మాత్రము మూడు ఆజ్ఞలు ఇవ్వబడినాయి. భర్తలు తమ భార్యలను ప్రేమింపవలెను (5:25, 28,33). మరియు కుటుంబ సాంకేతిక విషయములో మరో రెండు ఆజ్ఞలు భర్తలకు (6:4) అనగా మొత్తము ఐదు ఆజ్ఞలు పురుషులకు ఇవ్వబడినాయి. పిల్లలకు రెండు, దాసులకు ఒకటి ఇవ్వబడినాయి. స్త్రీలకు మాత్రము ఏమి ఇవ్వబడలేదు. స్త్రీల విషయమై చెప్పబడిన క్రియాపదాలు గ్రీకునందు ముందున్న వచనము నుండి పరోక్షముగా సూచించే పదాలుగా వున్నాయి. ఈ వాక్యభాగము

అక్షరానుసారముగా "ప్రభువునకు వలె మీ సొంత పురుషులకు" (5:22) మరియు "భార్యలు ప్రతి విషయములో తమ పురుషులకు" (5:24) అని చెప్పబడినాయి. మరియు ఎఫెసీ.5:33 లో వున్న క్రియాపదము సంశయార్థక ప్రయోగముగా వుంటూ "మంచి గౌరవం కలిగివుండవలెను" అనే భావనతో అనువాదము చేయబడింది.

**ఈ వాక్యభాగమందు శిరస్సును (కెపాలె) గూర్చిన విషయాలేమిటి?**

యేసు నిజముగా రాజులకురాజై వున్నప్పటికి, పౌలు ఈ వాక్యభాగమందు ఆయనను ప్రభువులకు ప్రభువుగా కాక రక్షకుడుగా వర్ణించుచున్నాడు. యేసు దీనమనస్కుడై పరచర్యచేయువాడుగాను, త్యాగపూరితుడుగాను, రక్షించువాడుగాను వున్నాడు. కెఫాలె నుండి జీవము, ఆశీర్వాదము, పోషణ, సంరక్షణ కలుగుచున్నవ.
(స్త్రీకి పురుషుడు శిరస్సు కాడా? ది ఒన్ పేజర్‌ని చూడండి).

**ఎఫెసీ 4 - 6 లోని ఖయసం(చియాస్మ)**

| | |
|---|---|
| 4:1-6 | ఖైదీగా వున్న పౌలును గూర్చి |
| 4:7-16 | యేసు ఇచ్చు ఈవులను గూర్చి |
| 4:17-32 | అన్యులకును/పొరుగువారిని గూర్చి |
| 5:1-20 | ప్రియులైన పరిశుద్ధులను గూర్చి |
| **5:21-23** | **ఒకరిపట్ల ఒకరి విధేయతను గూర్చి** |
| 5:24 | భర్తలపట్ల భార్యలు గూర్చి |
| 5:25 | భార్యలపట్ల భర్తలుగూర్చి |
| 5:25 | సంఘముపట్ల క్రీస్తును గూర్చి |
| 5:26-27 | క్రీస్తుపట్ల సంఘమును గూర్చి |
| **5:28** | **తనభార్యను ప్రేమించువాడు తన్ను ప్రేమించుకొనువాడు** |
| 5:29 | క్రీస్తు యెడల సంఘము గూర్చి |
| 5:29 | సంఘము యెడల క్రీస్తు గూర్చి |
| 5:33 | భార్యల యెడల భర్తలు గూర్చి |
| 5:33 | భర్తలయెడల భార్యలు గూర్చి |
| 6:1-4 | పిల్లల విధేయతను గూర్చి |
| 6:5-9 | దాసులను గూర్చి |
| 6:10-17 | యేసు యిచ్చే సర్వాంగకవచము/కాపుదలను గూర్చి |
| 6:18-20 | బంధకాలలో వున్న రాయబారియైన పౌలును గూర్చి |

**భార్యభర్తలు ముఖ్యమైన కేంద్రస్థానముగాను, పర్వతశిఖరముగాను, అద్భుతమైన ఖయసంగా వున్నారు.**

**క్రీస్తునందు సహోదర సహోదరీలపట్ల పరస్పరముగా నేను లోబడివుండాలా? అవును!**
**నేను ఎక్కువగా ప్రేమించుచున్న నా భర్త / భార్యకు నేను లోబడివుండవలెనా? అవును!**

**ముగింపు**

ఒకరినొకరు లోబడుట అనునది యేసు చూపిన మాదిరియై యున్నది. అది భార్యభర్తల (సహోదర సహోదరీల) లక్ష్యమైయున్నది. యేసు కాబోవు తన సొంత వధువు (సంఘము) అవసరతలను తీర్చు నిమిత్తము తన్నుతాను పరిమితిగలవాడుగాను, పరిత్యజించుకొనినవాడుగాను, తగ్గించుకొనినవాడుగాను వున్నాడా? అవును, వున్నాడు!

ఎఫెసీ 5వ అధ్యాయము ప్రకారము స్త్రీ పురుషులిరువురు ఒకరిపట్ల ఒకరు పరస్పర విధేయత చూపించినప్పుడు లోకము దానిని గమనిస్తుంది. అప్పుడు మనము దీనులముగాను, శ్రేష్ఠమైనవారముగాను వుండి యేసువలె చీకటిని పారద్రోలుతాము!

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అద్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?